ప్రజాశక్తి

మంగళవారం 20 మే 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

గుంటూరుకు ముంపు ముప్పు

చెరువును తలపిస్తున్న కంకరగుంట ఆర్‌యూబి మార్గం (ఫైల్)

- వాహనదారులకు పెరుగుతున్న ఇబ్బందులు
- శంకర్‌విలాస్ ఆర్‌వోబి ప్రారంభిస్తే మరింత పెరగనున్న కష్టాలు
- తూతూ మంత్రంగా ప్రత్యామ్నాయ చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరంలో ముంపు సమస్య వెంటాడుతోంది. చిన్నపాటి వర్షానికే వన్ టౌన్, టూ టౌన్ మధ్య రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాబోయే కొద్ది రోజుల్లో శంకర్ విలాస్ ఆర్‌వోబి పనులు ప్రారంభిస్తే వాహనాల రాకపోకలకు అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించలేకపోతున్నారు. ఈనెల 16వ తేదీ వేకువజామున భారీ వర్షాలకు గుంటూరులోని రెండు కీలక మార్గాల్లో ముంపు సమస్య ఏర్పడింది. కంకరగుంట అండర్ బ్రిడ్జి వద్ద వర్షం నీరు చేరి రాకపోకలు నిలిచాయి. అండర్ బ్రిడ్జిలోకి వస్తున్న వర్షం నీరు ఎప్పటికిప్పుడు బయటకు పోయేలా నగర పాలక సంస్థ అధికారులు తగిన ఏర్పాట్లు చేయడం లేదు. రోడ్డుపై ఉన్న నీరు ఆర్‌యూబిలోకి చేరుతోంది. ఆర్‌యూబి నుంచి తక్షణం డ్రెయిన్‌లోకి వర్షం నీరు వెళ్లేలా ఏర్పాట్లు చేయడం లేదు. దీంతో ఆర్‌యూబి మొత్తం నీటితో నిండిపోయి పూర్తిగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. పూర్తిగా నిండిన కొద్ది గంటలకు నగరపాలక సంస్థ అధికారులు వచ్చి మోటార్లు పెట్టి నీటిని తోడిపోయిస్తున్నారు.

ప్రస్తుతం శంకర్ విలాస్ బిడ్జిని తొలగించి నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడితే రాకపోకలకు ప్రధాన ప్రత్యామ్నాయ రహదారిగా ఉన్న కంకరగుంట ఆర్‌యుబిలో ముంపు సమస్య ఏర్పడితే వాహనదారులకు పలు ఇబ్బందులు రానున్నాయి. మరో ప్రత్యామ్నాయంగా చెబుతున్న డొంక రోడ్డు మూడు వంతెనల రహదారి కూడా ఇటీవల రూ.13 కోట్లు ఖర్చు చేసి ఆధునీకరించారు. దాదాపు నాలుగు నెలల పాటు ట్రాఫిక్ నిలిపి వేసి రైల్వే శాఖ ఈ బ్రిడ్జిలను ఆధునీకరించినా వర్షం నీరుపారుదలకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేదు. దీంతో చిన్న పాటి వర్షం కురిస్తే ఈ మార్గంలో వెళ్లడానికి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు నిరంతరాయంగా కురిస్తే నగరం మొత్తం రాకపోకలకు జామ్ అయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. సోమవారం ▶ 2లో

గుంటూరులో సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి

40వ వర్ధంతి సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఘనంగా నివాళులు

ప్రజాశక్తి- సత్తెనపల్లి, గుంటూరు

సత్తెనపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. సోమవారం సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పల్నాడు, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల సభలు నిర్వహించి నివాళు లర్పించారు. ఇందులో భాగంగా సత్తెనపల్లిలోని పుతుంబాక భవన్‌లో చిత్రపటానికి విజయ్‌కుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య పూలమాలలేశారు. గుంటూరులోని సిపిఎం జిల్లా కార్యాలయంలో చిత్రపటాని సీనియర్ నాయకులు ఎన్.వేణుగోపాలరావు, ఎమ్.డి అక్బర్ పూలమాల వేసి నివాళులర్పించారు. సత్తెనపల్లి సభలో సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల అధ్యక్షత వహించగా విజయ్‌కుమార్, చలమయ్య, గుంటూరులో రామారావు మాట్లాడారు. సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినా తన ▶ 2లో

తినుబండారాలు కలుషితం

కొండాయపాలెంలో 20 మందికి అస్వస్థత

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొండాయపాలెంలో తినుబండారాలు కలుషితమై 20 మంది అస్వస్థతకు గురయ్యారు. గ్రామంలో నాలుగు రోజుల క్రితం ఓ వేడుకలో సజ్జలు, చలివిడి పంపిణీ చేయగా అవి తిన్నవారు రెండ్రోజు లుగా వాంతులు, విరేచనాల బారినపడ్డారు. బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో జిల్లా పంచాయతీ అధికారి ఎస్‌వి నాగేశ్వరరావు నాయక్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి బి.రవి గ్రామాన్ని సోమవారం సందర్శించారు. గ్రామం లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. బాధితులు, స్థానికులతో అధికారులు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని మండల, స్థానిక అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ ఎ.నళిని, ఎంపిడిఒ కె.ప్రభాకరరావు, సర్పంచ్ కె.వెంకట్రావు, డిప్యూటీ ఎంపీడీవో ఎన్.రత్నం, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న డిపిఒ

గెలుపొందిన జట్లతో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, పోటీల నిర్వాహకులు

సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో నిర్వహించిన

కబడ్డీ విజేత పల్నాడు టీం

రెండో స్థానంలో గుంటూరు స్కై.. 3, 4 స్థానాల్లో వివిఐటి నంబూరు, తూర్పు మాలపల్లె జట్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని తూర్పు మాలపల్లెలో పిల్లి అంకమ్మ చౌక్ వద్ద మూడ్రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. చంద్రమౌళి పార్కులో ఫ్లడ్ లైట్ల వెలుగులో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పల్నాడు జట్టు విజేతగా నిలిచింది. ఈ జట్టుకు రూ.20 వేల బహుమతిని రామయ్య, రామకోటమ్మ జ్ఞాపకార్థం సిపిఎం మాజీ కౌన్సర్ సాతులూరి బాబు అందించారు. రెండో స్థానాన్ని గుంటూరు స్కై జట్టు సాధించగా రూ.15 వేల బహుమతిని సాతులూరి అంజయ్య, అంజమ్మ, సాతులూరి చలమయ్య, అంజమ్మ జ్ఞాపకార్థం ప్రవీణ్‌చంద్ర కుటుంబీకులు అందించారు. మూడో స్థానంలో నిలిచిన వివిఐటి నంబూరు జట్టుకు రూ.10 వేల బహుమతిని కొర్రపాటి కృపారావు సరోజిని జ్ఞాపకార్థం కొర్రపాటి విజయకుమార్ అందించారు. నాలుగో స్థానంలో నిలిచిన స్థానిక తూర్పు మాలపల్లె జట్టుకు రూ.5 వేలను కొప్పుల ఎరుకలు, కోటమ్మ జ్ఞాపకార్థం ఎరుకుల కుటుంబీకులు చినరాములు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ సుందరయ్య జీవితాన్ని, ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని వివరించారు. విద్య వ్యాపారమయమైన నేటి నేపథ్యంలో విద్యా వ్యవస్థలో క్రీడలకు చోటు ఉండడం లేదని చెప్పారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థులు, యువత చేతిలో ఉందని, మాదక ద్రవ్యాలను సమాజంలో నుండి పారదోలి సరైన మార్గంలో నడవాలని సూచించారు. కుల, మత, ▶ 2లో

విద్యతోనే దేశం అత్యున్నత స్థాయికి

దుర్గిలో అదనపు గదులు, బాలికల హాస్టల్‌కు మంత్రి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు శంకుస్థాపన

ప్రజాశక్తి - దుర్గి

అందరూ మంచి విద్యావంతులైననాడే దేశం అత్యున్నత స్థానానికి చేరుకుంటుందని పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అయిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వారు సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.3 కోట్ల 24 లక్షల 36 వేలతో కస్తూర్బా జూనియర్ కాలేజీ అదనపు గదులు, ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహ పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ. కోటి 51 లక్షల 50 వేలతో కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయంలో అప్ గ్రేడ్ జూనియర్ కళాశాల అదనపు గదుల నిర్మాణం చేపడుతున్నామని, రూ. కోటి 72 లక్షల 86 వేలతో ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని నిర్మిస్తామ,ని చెప్పారు. విద్యార్థులను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల ▶ 2లో

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

వర్షంలో తడుస్తూ నిరసన తెలియజేస్తున్న సిహెచ్‌ఓలు

జోరువానలోనూ సిహెచ్‌ఓల ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వారి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 22వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో జోరు వానలో తడుస్తూ సిహెచ్‌ఓలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి.లింగరాజు, ట్రెజరర్ సంధ్య మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి సిహెచ్‌ఒలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనజ, జిల్లా నాయకులు జ్యోత్స్న, సమద్ షరీఫ్ ప్రసంగించారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్ భార్గవ్‌తేజ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలు అదిగమించేలా ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో భార్గవ్‌తేజ హౌసింగ్ ఇళ్ళ లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణం, రైస్ కార్డు, ఉపాధి హామీ పథకం పనులపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసంద ర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలపై ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు. సిమెంట్, ఇనుము అందు బాటులో ఉందని, ఇసుక కూడా సంబంధిత లేఅవుట్లో అందు బాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. లేఅవుట్లలో అప్రోచ్ రోడ్లు లేనందున రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలన్నారు. రూఫ్ లెవల్ లో వున్నంటువంటి ఇళ్ళ నిర్మాణాల స్టేజ్ అప్డేషన్ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసు కోవా లన్నారు. రైస్ కార్డు ఏడు రకాల సర్వీసులు ప్రొవైడర్స్ ఇస్తు న్నాయి. కొన్ని కేటగిరిలలో వచ్చిన 11,446 సర్వీసెస్ రిక్వెస్ట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.సమావేశంలో డిఆర్ఒ ఖాజావలి, పీడీ హౌసింగ్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుంటూరు తూర్పులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, మేయర్ శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.3.34 కోట్లతో వివిధ అభివద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయా నిధులతో నియోజకవర్గలోని 11,12,15,17 డివిజన్లలో సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు నిర్మించ నున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ నగరంలో వర్షం పడినప్పుడు తూర్పు నియోజకవర్గంలోని పట్నం బజారు నుండి పీకలవాగు వరకు వర్షపు నీరు కాలువ ల్లోకి వెళ్ళకుండా రోడ్లపై నిలబడటం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం హిమని వద్ద నిర్మిస్తున్న డ్రైన్స్‌వలన వర్షపు నీరు నేరుగా పీకల వాగులోకి వెళ్ళేలా నిర్మిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ షేక్ సజీల, జీఎంసి ఈ.ఈ సుందరరామి రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

అంకితపాల్ స్ఫూర్తి నేటి విద్యార్థులకు అవసరం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

అతి పిన్న వయస్సులోనే గిన్నిస్ బుక్ రోకార్డు సాధించిన విద్యార్థి అంకిత పాల్ స్ఫూర్తి నేటి విద్యార్థులు కొనసాగాలని లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా నాయకులు, న్యాయవాది జె విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విద్యార్థికి ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పట్టణానికి చెందిన పత్తిపాటి అంకిత పాల్ విజయవాడలోని హలేల్ మ్యూజిక్ ద్వారా సంగీ తాన్ని నేర్చుకున్నాడు. 2024 డిసెంబర్ 1 న 18 దేశాల్లోని 1046 మందితో స్వరాలు ఆలపించి గిన్నిస్ బుక్ రికార్డును సాధించారు అన్నారు

గుంటూరుకు ముంపు ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం గుంటూరులో కురిసిన చిన్నపాటి వర్షానికే మూడు వంతెనల మార్గంలో వర్షం నీరు చేరి వాహనాదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షం నీటితోపాటు బురద, చెత్త చెదారం బాగా కొట్టుకు వస్తుండంతో ఈ వ్యర్థాలన్నీ ఆర్‌యుబిలోకి చేరి వాహనదారులకు ఇబ్బంది కరంగామారాయి.

గుంటూరులో ట్రాఫిక్ సమస్యలపై అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుండానే తూతూమంత్రంగా అంతా బాగుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు తప్పుడు సమాచారం ఇస్తున్నారని టిడిపి వర్గాలు ఆరోపిస్తున్నాయి. శంకర్ విలాస్ బ్రిడ్జి మీదుగా నిత్యం 25 వేల భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఈ బ్రిడ్జి నిర్మాణ సమయంలో ఈ వాహనాల రాకపోకలకు నగర పాలక సంస్థ అధికారులు సూచిస్తున్న మార్గాలు ఏమాత్రమూ సరిపోవని పలువురు రవాణ రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనిపై ఇంత వరకు సీరియస్‌గా అధ్యయనం చేయకుండా అధికారులు మమ అనిపిస్తున్నారు. ప్రధానంగా ముంపు సమస్య రాకుండా సీరియస్‌గా చర్యలు తీసుకోకపోతే రాబోయే వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయే ప్రమాదం పొంచి ఉంది.

సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో ముఖ్యపాత్ర వహించారన్నారు. శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రజల వాణిని చట్టసభల్లో ఎలుగెత్తి చాటారన్నారు. దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం అతివాద, మితవాద విచ్ఛిన్నకర శక్తులకు గురైన సమయంలో సిపిఎంను నిర్మించి అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారని చెప్పారు. వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి పేదలకు భూపంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, చిన్న ప్రాజెక్టుల ప్రాధాన్యతను నొక్కి చెప్పారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మించి కూలి పోరాటాలు చేశారని, ఆల్ ఇండియా కిసాన్ సభను నిర్మించి రైతాంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించారని చెప్పారు. స్వాతంత్ర్యోద్యమంలోనూ పాల్గొని జైలు జీవితం గడిపారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలనే డిమాండును మొట్టమొదటిగా ముందుకు తెచ్చింది సుందరయ్య అని, తెలుగు మాట్లాడే వారందరూ ఒకటిగా ఉండాలని 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అనే పుస్తకాన్ని రచించారని తెలిపారు. అందరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సత్తెనపల్లి సభలో కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, జె.రాజ్‌కుమార్, ఎం.హరిపోతురాజు, పి.శేషు, జి.మల్లేశ్వరి, జి.ఉమశ్రీ, పి.సూర్యప్రకాష్‌రావు, షేక్ సైదులు, పి.ప్రభాకర్, పి.రామారావు, డి.వెంకటేశ్వర్లు, గుంటూరులో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళీనికాంత్, నాయకులు బి.లక్ష్మణరావు, ఎమ్.ఎ.చిష్టీ, బి.సుధాకిరణ్, వై.కృష్ణకాంత్, బి.ముత్యాలరావు, ఎ.కళ్యాణి, ప్రజాసంఘాల నాయకులు కళాధర్, హనుమంతరావు, కె.నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యతోనే దేశం అత్యున్నత స్థాయికి

(మొదటి పేజీ తరువాయి)

మీద ఉందన్నారు. ఎంపీ మాట్లాడుతూ ఈప్రాంత రైతుల చిరకాల వాంఛ అయిన వరికపూడిసెల ప్రాజెక్టు పనులు త్వరలోనే చేపట్టేలా కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థికంగా సహాయం చేయాలని సిఎం చంద్రబాబను కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి సునీత సాయిశంకర్, ఎల్.రమేష్, ఎస్.నాగేశ్వరరావు, వై.వెంకటేశ్వర్లు, పి.పుల్లయ్య, వి.శ్రీనివాసరావు, బి.అమరయ్య, తహశీల్దార్ ఫణీంద్ర కుమార్, ఎంపిడిఒ శివప్రసాద్ ఏవో అమీర్‌రెడ్డి, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత పల్నాడు టీం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతం పేరుతో జరుగుతున్న తప్పుడు ప్రచారాలకు ప్రభావితులు కావొద్దని, రాజ్యాంగ విలువల పరిరక్షణకు అందరూ పాటుపడాలని కోరారు. సుందరయ్యను స్ఫూర్తిగా తీసుకుని దేశాన్ని కాపాడుకుందామన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.కాళిదాసు మాట్లాడుతూ తూర్పుమాలపల్లి అంటే ఒకప్పుడు పొగాకు కార్మికుల ఉద్యమాలకు కేంద్రమన్నారు. సుందరయ్య తిరిగిన ఈ గడ్డపై, జెండాను ఎగురవేసిన ప్రాంతంలో 20 జట్లు కబడ్డీ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. సాతులూరి ఉదయ్ మాట్లాడుతూ స్థానిక యువత ఎక్కువగా చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని, తూర్పు మాలపల్లెలో 150 మంది యువకులు ఉండగా 30 మంది మాత్రమే 10వ తరగతి చదివి పాస్ అయ్యారని చెప్పారు. అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానికులు, క్రీడాభిమానులు భారీగా పాల్గొన్నారు.

క్రోసూరులో పిఎస్‌కు ఘన నివాళి

క్రోసూరు ప్రజాశక్తి

పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా క్రోసూరు మండల కేంద్రంలో ఆమంచి విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి రవిబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు , రావెళ్ళ వెంకటేశ్వర్లు, వేపూరి వెంకటేశ్వర్లు, గర్నపూడిమహేష్, గంజి మాల ఎలిసెమ్మ, షేక్ నాగుల్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

మాచర్లకు 300 పడకల ఆసుపత్రి

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

శిరిగిరిపాడులో జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన మంత్రి

ప్రజాశక్తి - వెల్దుర్తి

మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి పై యుద్ధం చేసి మాచర్ల ప్రజల్లో మానసిక స్థైర్యాన్ని నింపిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. మండల పరిధిలో శిరిగిరిపాడు గ్రామంలో సోమవారం తలపెట్టిన జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని.., గ్రౌండ్లో వాలీబాల్ ఆడారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఆడుదామ ఆంధ్ర పేరుతో రాష్ట్ర ఖజానాన్ని కొల్లగొట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరిక మేరకు మాచర్లకు వంద పడకల కాదు 300 పడకల ఆసుపత్రికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. క్రీడలను ప్రోత్సహిస్తే.., పల్నాడలో క్రీడాకారులకు కురవలేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ బ్లైండ్ క్రికెట్ కెప్టెన్ అజయ్ కుమార్ రెడ్డి, జాతీయ వెయిట్ లిఫ్టర్ నీలం రాజు వంటి వారు మాచర్ల నియోజకవర్గం కీర్తిచాటారని కొనియాడారు. నీలం రాజు వెయిట్ లిఫ్టింగ్

పరికరాలకు రూ. ఒక లక్ష 16 రూపాయల నగదు సాయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి ప్రకటించారు. మాచర్ల నియోజకవర్గంలో ఎన్ని క్రీడామైదానాలు నిర్మించుకుంటారో తెలియజేస్తే.., వాటికి తగినన్నీ నిధులు శాప్ ద్వారా అందిస్తామని ఏపీ శాప్ చైర్మన్ రవి నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారు నాయక్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్ళం రామాంజనేయరెడ్డి, నిర్వాహకులు కళ్ళం శ్రీకాంత్ రెడ్డి, టిడిపి, బిజెపి నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజధాని రైతుల పోరాటం చారిత్రాత్మకం

పార్టీలో కష్టపడి పనిచేస్తే గుర్తింపు : హోంమంత్రి వంగలపూడి అనిత

ఘనంగా రాయపాటి శైలజ ఆత్మీయ సభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని రైతులు చేసిన పోరాటం చారిత్రాత్మకమైందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. స్థానిక ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో సోమవారం రాత్రి జరిగిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆత్మీయ సన్మాన సభలో ఆమె ప్రసంగించారు. ఈ సభకు కూటమి నాయకులు పెద్దసంఖ్యలో హాజరు అయ్యారు. రాజధాని రైతులు తరలివచ్చారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ రాజధాని రైతులు చేసిన పోరాటం దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మూడు రాజధానుల పేరిట వైఎస్‌జగన్ ఆడిన డ్రామాను ప్రజలు ఓటు ఆయుధంతో తిరస్కరించారని చెప్పారు. అమరావతిపై వైసిపి ఇంత వరకు తన వైఖరి వెల్లడించలేదన్నారు. రాజధానిలో జరిగిన ఉద్యమంలో మహిళల పాత్ర అమోఘం అన్నారు. ఈపోరులో కీలక భూమిక పోషించిన అనేక మంది నేతలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. టిడిపిలో కష్టపడి పనిచేసిన వారికి

సమావేశంలో ప్రసంగిస్తున్న హోంమంత్రి అనిత

తప్పకుండా గుర్తింపు ఇస్తారని చెప్పారు. ఈ సభలో ఎమ్మెల్యేలు పత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్, నశీర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీ కావలి గీష్మ, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ, మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీలు నన్నపనేని రాజకుమారి, రాయపాటి శ్రీనివాస్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE GUNTUR DISTRICT.

Crl.M.P.NO. 842/2024 IN C.C.NO: 11 /2021

Between:
Andhra Pradesh Akshaya Gold Customers and Agents Welfare Association, Regd. No.341 of 2015, O/o, 10-13-138, Adapavari Street, Vootabavi Sandu, Vijayawada Town East, Andhra Pradesh - 520001,
Rep. by its Authority State President. ...Petitioner

// VS //

Competent Authority,
The Addl. Director General of Police,
Crime Investigation Department of Andhra Pradesh State,
Amaravathi, A.P. **and 38 another's**. ...Respondents

NOTICE

To:
1) Respondent No.2:-M/s.Akshaya Gold Farms & Villas India Ltd. (A-1) a company registered with the Registrar of Companies, with corporate office at Door no: 47/14/919, 3rdFloor, HDFC Bank Upstairs, Potluri mansion, Dwaraka Nagar, Main Road, Visakhapatnam Town and district. Rep., by its Directors & Marketing Manager & Branch Manager.
2) Respondent No.10:- Kodi Sudheer Babu (A-9) S/o. Subrahmanyam, R/o D.no: 9-525, Police Quarters Road, Visalakshi Nagar, Vizag,Present R/o.D.No: 26-362, BV Nagar, Raju complex, Nellore. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
3) Respondent No.11:- Devaki Srikanth Gupta (A-10). S/o. Harnath Babu, R/o D.No: 12-4-42, Old Bank Street, Kandukur Town, Prakasam District. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
4) Respondent No.13:- Munaf Shaik Abdul (A-12). S/o. Saheb Mohammad, D.No: 31-17-16A, 1, Sri Sai Residency, Block-A, Floor - 3, Kumbarao Residency, Machavaram, Vijayawada city, Krishna District. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
5) Respondent No.30:- C.H.Ravi Shankar (A-29) S/o. Pandu Rangaiah, Seetharamnagar, Dwaraka Nagar, Kurnool Town &District. (Marketing Manager of Akshaya Gold Farms & Villas India Ltd.,).
6) Respondent No.32:- T.Vardarajulu (A-31). S/o. Varadaiah, R/o Walkers Road, Nellore Town, (Marketing Manager of Akshaya Gold Farms & Villas India Ltd.,)

Whereas the petitioner filed above said petition in the above said Hon'ble Court. The petition is stands posted on **29.05.2025.** You are hereby directed to appear before the above said Hon'ble Court or appear through an Advocate on your behalf on **29.05.2025 at 10.30 A.M.** without fail; otherwise the matter will be settled, in your absence, by the above said Hon'ble Court.

By Court Order
K.Sudhakar Advocate for Petitioner, Cell: 9393830337

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE GUNTUR DISTRICT.

Crl.M.P.NO. 841/2024 IN C.C.NO: 11 /2021

Between:
Andhra Pradesh Akshaya Gold Customers and Agents Welfare Association, Regd. No.341 of 2015, O/o, 10-13-138, Adapavari Street, Vootabavi Sandu, Vijayawada Town East, Andhra Pradesh - 520001,
Rep. by its Authority State President. ...Petitioner

// VS //

Competent Authority,
The Addl. Director General of Police,
Crime Investigation Department of Andhra Pradesh State,
Amaravathi, A.P. **and 38 another's**. ...Respondents

NOTICE

To:
1) Respondent No.2:-M/s.Akshaya Gold Farms & Villas India Ltd. (A-1) a company registered with the Registrar of Companies, with corporate office at Door no: 47/14/919, 3rdFloor, HDFC Bank Upstairs, Potluri mansion, Dwaraka Nagar, Main Road, Visakhapatnam Town and district. Rep., by its Directors & Marketing Manager & Branch Manager.
2) Respondent No.10:- Kodi Sudheer Babu (A-9) S/o. Subrahmanyam, R/o D.no: 9-525, Police Quarters Road, Visalakshi Nagar, Vizag,Present R/o.D.No: 26-362, BV Nagar, Raju complex, Nellore. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
3) Respondent No.11:- Devaki Srikanth Gupta (A-10). S/o. Harnath Babu, R/o D.No: 12-4-42, Old Bank Street, Kandukur Town, Prakasam District. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
4) Respondent No.13:- Munaf Shaik Abdul (A-12). S/o. Saheb Mohammad, D.No: 31-17-16A, 1, Sri Sai Residency, Block-A, Floor - 3, Kumbarao Residency, Machavaram, Vijayawada city, Krishna District. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
5) Respondent No.30:- C.H.Ravi Shankar (A-29) S/o. Pandu Rangaiah, Seetharamnagar, Dwaraka Nagar, Kurnool Town &District. (Marketing Manager of Akshaya Gold Farms & Villas India Ltd.,).
6) Respondent No.32:- T.Vardarajulu (A-31). S/o. Varadaiah, R/o Walkers Road, Nellore Town, (Marketing Manager of Akshaya Gold Farms & Villas India Ltd.,)

Whereas the petitioner filed above said petition in the above said Hon'ble Court. The petition is stands posted on **29.05.2025.** You are hereby directed to appear before the above said Hon'ble Court or appear through an Advocate on your behalf on **29.05.2025 at 10.30 A.M.** without fail; otherwise the matter will be settled, in your absence, by the above said Hon'ble Court.

By Court Order
K.Sudhakar Advocate for Petitioner, Cell: 9393830337

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE GUNTUR DISTRICT.

Crl.M.P.NO. 58 /2025 IN C.C.NO: 11 /2021

Between:
Andhra Pradesh Akshaya Gold Customers and Agents Welfare Association, Regd. No.341 of 2015, O/o, 10-13-138, Adapavari Street, Vootabavi Sandu, Vijayawada Town East, Andhra Pradesh - 520001,
Rep. by its Authority State President. ...Petitioner

// VS //

Competent Authority,
The Addl. Director General of Police,
Crime Investigation Department of Andhra Pradesh State,
Amaravathi, A.P. **and 38 another's**. ...Respondents

NOTICE

To:
1) Respondent No.2:-M/s.Akshaya Gold Farms & Villas India Ltd. (A-1) a company registered with the Registrar of Companies, with corporate office at Door no: 47/14/919, 3rdFloor, HDFC Bank Upstairs, Potluri mansion, Dwaraka Nagar, Main Road, Visakhapatnam Town and district. Rep., by its Directors & Marketing Manager & Branch Manager.
2) Respondent No.10:- Kodi Sudheer Babu (A-9) S/o. Subrahmanyam, R/o D.no: 9-525, Police Quarters Road, Visalakshi Nagar, Vizag,Present R/o.D.No: 26-362, BV Nagar, Raju complex, Nellore. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
3) Respondent No.11:- Devaki Srikanth Gupta (A-10). S/o. Harnath Babu, R/o D.No: 12-4-42, Old Bank Street, Kandukur Town, Prakasam District. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
4) Respondent No.13:- Munaf Shaik Abdul (A-12). S/o. Saheb Mohammad, D.No: 31-17-16A, 1, Sri Sai Residency, Block-A, Floor - 3, Kumbarao Residency, Machavaram, Vijayawada city, Krishna District. (Director of Akshaya Gold Farms & Villas India Ltd.,)
5) Respondent No.30:- C.H.Ravi Shankar (A-29) S/o. Pandu Rangaiah, Seetharamnagar, Dwaraka Nagar, Kurnool Town &District. (Marketing Manager of Akshaya Gold Farms & Villas India Ltd.,).
6) Respondent No.32:- T.Vardarajulu (A-31). S/o. Varadaiah, R/o Walkers Road, Nellore Town, (Marketing Manager of Akshaya Gold Farms & Villas India Ltd.,)

Whereas the petitioner filed above said petition in the above said Hon'ble Court. The petition is stands posted on **29.05.2025.** You are hereby directed to appear before the above said Hon'ble Court or appear through an Advocate on your behalf on **29.05.2025 at 10.30 A.M.** without fail; otherwise the matter will be settled, in your absence, by the above said Hon'ble Court.

By Court Order
K.Sudhakar Advocate for Petitioner, Cell: 9393830337

నేర నియంత్రణకు డ్రోన్ల వినియోగం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలలో డ్రోన్ సాయంతో పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. మల్లెపాడు, పరిమి డొంక, జగ్గడిగుంటపాలెం రోడ్ల వెంట మందుబాబుల వీరగం నిత్య కృత్యం. అసాంఘిక కార్యకలాపాలపై దష్టి సారించిన త్రీ టౌన్ సీఐ, ఎస్. రమేష్ బాబు,తన సిబ్బందితో కలిసి సోమవారం ఆయా ప్రాంతాలను స్వయంగా డ్రోన్లతో పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్సై నక్క ప్రకాష్, సిబ్బంది, డ్రోన్ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఫీజుల దోపిడీపై వినతి

ప్రజాశక్తి - తాడేపల్లి

కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టా లని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులో నియంత్రణ చట్టం అమలు చేయాలని కోరుతూ తాడేపల్లిలోని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో విద్య కమిషనర్ కతిక శుక్లకు సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేక ఎయిడెడ్ కళాశాలలో అడ్మిషన్ పొందుతున్నారని చెప్పారు. ఆ విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బందెల.నాసర్ జీ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఫణింద్ర, నాగభూషణం, గుంటూరు జిల్లా కార్యదర్శి యశ్వంత్, కడప జిల్లా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లరాజు పాల్గొన్నారు.

సాగునీటి నిర్వహణపై ప్రాజెక్టు కమిటి సమావేశం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటిపారుదల వ్యవస్థ బాగుపై కషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నీటి సంఘాల ప్రాజెక్టు కమిటి ఛైర్మన్ పంతాని మురళీధర రావు అన్నారు. సోమవారం కష్ణ, పశ్చిమ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం మీటింగ్ హాల్లో జరిగిన సాగునీటి సంఘాల ప్రాజెక్టు కమిటి(పిసి) కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. వైస్ ఛైర్మన్ నువ్వుల సునీల్ చౌదరీ, గుంటూరు ఇరిగేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీరు పులిపాటి వెంకటరత్నం, నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరి కమిటి(డిసి)సభ్యులతో కలసి ఖరీఫ్ సీజన్లో కాల్వల నిర్వహణ, అభివద్ధి పనులపై చర్చలు జరిపారు. అజెండాలోని ముఖ్య అంశాలు రేపల్లె డిఈఈ ఎన్.కె.వి ప్రసాద్ సభ్యులకు వివరించారు. కాల్వలు నిర్వహణపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, నీటి తీరువ చెల్లింపులు, నీటిపారుదలలో లోపాలు, డ్రైనేజీ కాల్వల సమస్యలపై డిస్ట్రిబ్యూటరీ కమిటి సభ్యులు పిసి ఛైర్మెన్ దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ పంతాని పర్యవేక్షక ఇంజనీరు పినపాటి వెంకటరత్నం మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా ఈ ఏడాది రూ. 344 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం హర్షణీయమన్నారు. కష్ణ పశ్చిమ డెల్టా పరిధిలో 144 నీటి సంఘాలు, 22 మంది డిసి కమిటీలు ఉన్నాయన్నారు. రైతులకు సాగునీరు చేరాలంటే 20 నుంచి 25 రోజుల్లో పనులు పూర్తి చెయలన్నారు. కార్యక్రమంలో చీరాల డ్రైనేజి డివిజన్ ఈఈ బి మురళీకష్ణ, రేపల్లె డ్రైనేజి డివిజన్ ఈఈ పి ప్రేమ్ కుమార్, కష్ణ పశ్చిమ విభాగం తెనాలి కార్యాలయ నిర్వహణ అధికారి డిపి అనిల్ కుమార్, డిఈఈ, ఎఈఈ, సబ్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ కార్యాలయము, కొప్పురావూరు

టెండరు ప్రకటన

ఆర్ ఓసి నెం .01/2025 **తేది: 19-05-2025**

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలు, కొప్పురావూరు గ్రామ పంచాయితికి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన పనులను చేయుటకు సీల్డు టెండర్లు వేయుటకు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 25-05-2025వ తేదీ లోపు టెండర్ ప్రైస్ చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందవలెను. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. సీల్డు టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయ పని వేళలలో ది: 27-05-2025 మధ్యాహ్నం 3:00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు అయిన టెండర్ దారుల సమక్షం లో తెరవబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళలయందు సంప్రదించవచ్చును.

Sl. No.	Name of the Work	Estimated Cost In Lakhs	Tender Schedule Price in Rupees	Tender EMD in Rupees
1.	Formation and Gravelling the road from Venigandla R&B Road to Jonnalagadda Donka road in Koppuravuru(V) of Pedakakani(M)	6.30	500	6300
2	Providing CC Road and Drain in 12th Ward of Koppuravuru Village of Pedakakani Mandal	8.00	500	8000
3	Providing CC Road from Puram Sankararao (H) to thota Nageswara rao (H) in Koppuravuru Village of Pedakakani Mandal	10.00	500	10000
4.	Providing approach CC Road and Drain in 11th Ward of Koppuravuru Village, Pedakakani Mandal	5.20	500	5200
5	Providing CC Road from Veerisetty Sambasivarao (H) to Goli China Kotayya (H) in Koppuravuru Village of Pedakakani Mandal	10.00	500	10000
6	Construction of Ritual Building in Koppuravuru (V) of Pedakakani (M)	10.00	500	10000

గమనిక: గ్రామపంచాయితీ నిధుల లభ్యతకు లోబడి బిల్లులు చెల్లించబడును.
స్థలం: కొప్పురావూరు
తేదీ: 19-05-2025

సం॥ వై.యం.ఎన్.వి.కె.కె.రాయలు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, కొప్పురావూరు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా అమృతలూరు మండలం మోపర్రు గ్రామం కాపురస్థులైన కొడాలి శ్రీలత W/o సుధాకర్‌కు చెందిన ఒరిజినల్ దస్తావేజులు నెంబర్ (1) 2032/1996 (2) 2544/1996 గల డాక్యుమెంట్లు గుంటూరు నగరంలోని అరండల్‌పేట తొమ్మిదో లైన్ లో జిరాక్స్ తీయించుకోవడానికి ఆటోలో వెళ్ళు చుండగా మార్గం మధ్యలో ఒరిజినల్ దస్తావేజులు ఉన్న సంచి ఆటోలో నుంచి జారిపోయినది నా క్లైంట్ ఎంత వెతికినను దొరకలేదు. దొరికిన వారు ఈ కింది అడ్రస్‌కు తెలియచేయగలరు. ఈ దస్తావేజులపై ఎటువంటి లావాదేవీలు జరిపినను నా క్లైంట్ తీసుకునే చర్యలకు బాధ్యులు కాగలరు .

ఇట్లు
పి.కృష్ణమోహన్ రెడ్డి MA,LLM,
అడ్వకేట్ అండ్ నోటరీ,
రిషి వ్యాలీ హోమ్స్, ఫ్లాట్ నెంబర్: B 2028,
టొబాకోబోర్డ్ ఎదురు, శ్రీనివాసరావుపేట,
గుంటూరు, సెల్: 7386185744.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్.నెం.779/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, గుంటూరు తరపున డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ ...వాది
మరియు
మామిడిబత్తుల సాయి బాబు వగైరా....ప్రతివాదులు
టు,
D-1: మామిడిబత్తుల సాయి బాబు,
తండ్రి.రంగనాయకులు,
D-2: మామిడిబత్తుల నాగరాజ కుమారి,భర్త .సాయి బాబు, ఇరువురి నివాస డోర్ నెం.24-11-132, '0'లైను 6వ క్రాస్ రోడ్డు నల్లచెరువు, గుంటూరు సిటీ -522004, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-08-2025

ఆత్మకూరి ప్రదీప్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
సంపత్ నగర్, గుంటూరు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్.నెం.463/2023

బిట్వీన్:
కత్తికోట శివ పార్వతి ....వాది
మరియు
అడ్డగాళ్ళ సదా శివ రావు .... ప్రతివాది
టు,
అడ్డగాళ్ళ సదాశివ రావు, తండ్రి.నరసింహారావు, నివాసం: దోస పాలెం గ్రామం, గుంటూరు మండలం,గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా మీకు సమన్లు తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.17-07-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీపరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదాతేది:17-07-2025

వి.వి.సుధాకర రావు,
వాది తరపు అడ్వకేట్,
8/1 అరండల్ పేట, గుంటూరు,

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్. 62/2023

బిట్వీన్
దేవరశెట్టి శ్రీనివాసరావు ....వాది
మరియు
గుంటూరు గౌతమ్ ... ప్రతివాది
ప్రతివాది :- గుంటూరు గౌతమ్, తండ్రి : రమేష్, కేరాఫ్ రమేష్ ఫ్యాన్సీ స్టోర్స్, క్లాక్‌టవర్ సెంటర్, సత్తెనపల్లి, పల్నాడుజిల్లా.

నోటీసు

వాది మీపై దావా పరిహారములను కోరుతూ మీపై దావా దాఖలు చేసివున్నాడు. సదరు వాయిదా ది. 28-7-2025న కలదు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గానీ, వకీలుద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా : 28-7-2025

డి.చెన్నయ్య,
అడ్వకేటు,
పిడుగురాళ్ళ.

ప్రకటన
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు వారి సముఖమునకు
OS 1316/2019 EP 176/2023

బిట్వీన్ :
మలిశెట్టి జనార్ధనరావు ... DHR
మలిశెట్టి దివ్య, W/o రాఘవేంద్ర హేమంత్‌కుమార్ R/o డోర్ నెం. 20-17-60, బాపూజీరోడ్డు, సంగడిగుంట, గుంటూరు. ... JDR

ఈ నెంబరు డిక్రీ షెడ్యూలు దాఖలా ఆస్తిని డిహెచ్‌ఆర్ పేరటికి రిజిష్టరు దస్తావేజు వ్రాయించి యిప్పించమని కోరుచూ జెడిఆర్ అయిన పైన తెలిపిన వారిపై డిహెచ్‌ఆర్ అమలు పిటీషన్ దాఖలు చేయగా సదరు ఇ.పి.లో జెడిఆర్‌కు నోటీసు నిమిత్తం ది. 4-7-2025 తేదీకి వాయిదా వేఇసయున్నారు. కనుక మీకు గల ఆక్షేపణలను సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు కోర్టువారి ఎదుట హాజరయి తెలియజేసుకొన వలెను.
వాయిదా : 4-7-2025

ఇట్లు
టి.మురళీధర్,
అడ్వకేట్, గుంటూరు.
సెల్ : 9849519808

వేలం ప్రకటన

THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR

E.P.No. 48/2021 in O.S.No.10/2018

Between:
Syamala Rajasekhar Reddy. ...D.Hr
And
Vajrala Umamaheswara Reddy. ...J.Dr

పై నెంబరు ఇ.పి.లో యిస్తిహారు జారీకాబడి, జప్తుచేసిన జె.డి.ఆర్.తాలుకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టువారు **ది.16-06-2025**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలంపాటలో పాల్గొన దలచిన వారు వాయిదా రోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడుకొన వచ్చును. కోర్టు వారి షరతులకులోబడి వేలంపాట జరుగును.

Schedule:Item No.2: Guntur Dist., Nallapadu Sub Dist., Guntur Muncipal Corporation area Ankireddy palem(V)&Panchayat, D.No.653-C-1, an extent of Ac.0.24 cents of wet land bounded by:**East :**Land belongs to Syamala Brahma Reddy,**South:**Land belongs to Kesari Sankara Reddy & others, **West:** Land belongs to Devagiri Sambi Reddy &Others, **North:**Land belongs to Vajrala Sankara Reddy& Others. Within the above boundaries an extent of Ac.0.24 cents of wet land only.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Note: No encumbrances.
D.Hr Value:12,00,000/-
Market Value:65,00,000/-(per Acre),
Ameen Value:15,00,000/-
వేలం తేది:16-06-2025
ఫర్ ధర్ హియరింగ్:30-06-2025

మారెళ్ళ వెంకట సుబ్బారెడ్డి,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 9160709044

ఐక్యతా అభివాదం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

రేపు డిఇఒ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే ఉమ్మడి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. బదిలీలు, ప్రమోషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలన్నారు. ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎం పోస్టును ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండ్ గ్రేట్ టీచర్‌కు ఇవ్వాలన్నారు. హైస్కూల్స్‌లో టీచర్, విద్యార్థుల నిష్పత్తిని 1:45గా కొనసాగించాలని, బేసిక్ ప్రైమరీ పాఠశాల కూడా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. సెకండరీ గేట్ టీచర్లకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు కె.కోటేశ్వరరావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, బి.సంపత్‌బాబు, బి.వెంకటేశ్వర్లు, షేక్ ఖాజావలి, పి.శ్రీనివాసరావు వి.అక్కయ్య, కె.తిరుపతిస్వామి, వెంకటేశ్వరరావు, మస్తాన్‌వలి, ఎం.కోటేశ్వరరావు, ప్రకాష్, శివరామకృష్ణ, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న రవిబాబు

ఉపాధి హామీ కూలి కోసం రేపు నిరసనలు

ప్రజాశక్తి - అమరావతి

ఉపాధి హామీ కూలీలకు వేతన బకాయిల విడుదల, ఇతర సమస్యల పరిష్కారం కోసం గ్రామ సచివాలయాలు, మండల కేంద్రాల్లో మంగళవారం నిర్వహించే ఆందోళనల్లో కూలీలు పెద్దఎత్తున పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని మునుగోడులో పని ప్రదేశాలను సోమవారం సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, వామపక్షాల ఒత్తిడితో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, నిధులను భారీగా తగ్గిస్తోందని చెప్పారు. సకాలంలో వేతనాలు ఇవ్వడం లేదని, వేసవిలో మజ్జిగ, నీరు, పలుగు, పారా అలవెన్సులు లేకుండా పోయాయని విమర్శించారు. ఏ వారానికి ఆవారం కూలివ్వాల్సి ఉన్నా ఆరు వారాలుగా కూలి అందకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. మెట్ల వ్యవస్థ లేనందున వివిధ పనులకు ఉమ్మడిగా నంబర్లు ఇవ్వటంతో ఎక్కడెక్కడో పనిచేసిన కూలీలు ఒకేచోట ఆన్‌లైన్ హాజరు వేయాల్సి వస్తోందని అన్నారు. ఇందుకు గంటల తరబడి ఆలస్యమవుతోందని చెప్పారు. మెట్ల వ్యవస్థను పునరుద్ధరించడంతోపాటు వారికి సెల్‌ఫోన్, సైకిల్, ఒక్కొక్క కూలీకి రూ.5 చొప్పున అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అన్ని సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం చేసే ఉద్యమాల్లో కూలీలు భాగస్వామ్యం కావాలని, ఇందులో భాగంగా నేటి నిరసనల్లో పెద్దఎత్తున కూలీలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ మొహిదీన్, షేక్ గాలిసాహెబ్, ఎన్.జయకుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, షేక్ రఫీ, బంకా మంగయ్య పాల్గొన్నారు.

కమ్యూనిస్టు యోధుడు సుందరయ్యకు ఘన నివాళులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శ్రమ దోపిడీకి గురవతూ అట్టడుగున ఉన్న కార్మికులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించడంతో పాటు కార్మిక వర్గానికి రాజ్యాధికారం కోసం పాటు పడిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ అన్నారు. సోమవారం సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సభలు నిర్వహించడంతో పాటు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళులర్పించారు. ఇందులో భాగంగా నరసరావుపేటలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి డి.శివకుమారి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ తన జీవిత కాలం మొత్తం పేదలు, కార్మికుల హక్కుల కోసం సుందరయ్య పోరాడాడన్నారు. తనకు వారసత్వంగా వచ్చిన ఆస్థిని పేదలకు పంచారని చెప్పారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని చిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని తెలిపారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా చిన్నతనంలోనే కుటుంబంతో, సమాజంతో పోరాడారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి సామాన్యులను వీరులుగా తీర్చిదిద్దారన్నారు. పార్లమెంట్, అసెంబ్లీల్లోనూ పేదల గళాన్ని వినిపించారన్నారు. శివకుమారి మాట్లాడుతూ సుందరయ్య రచనల ప్రభావంతో తాను కమ్యూనిస్టుగా మారానని చెప్పారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిలార్ మసూద్, సయ్యద్ రబ్బానీ, మెటిల్డాదేవి, నిర్మల, మాధవి, మస్తాన్‌రెడ్డి, కె.కోటేశ్వరరావు, మస్తాన్‌వలి, సుభాష్ చంద్రబోస్, ఎస్.కె జిలాని మాలిక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక సుందరయ్య కాలనీలో సిపిఎం కార్యాలయం వద్ద ఆ పార్టీ జెండాను పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి ఆవిష్కరించారు. సుందరయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు డి.వెంకటేశ్వర్లు పూలమాల వేశారు. లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ పట్టణానికి వెళ్లి సరుకులు తెచ్చి అదే ధరలకు పేదలకు అందించారని, మహిళలకు పురుడు పోయడంతోపాటు ఎందరికో సేవలు అందించారని సుందరయ్య గురించి వివరించారు. సిపిఎం మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు, నాయకులు బి.వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్, కోటిరెడ్డి, శివమ్మ, వెంకాయమ్మ, మరియమ్మ, భూలక్ష్మి, మస్తాన్, నాసర్‌వలి, తిరుమలయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడులోని పిఆర్ విజ్ఞాన కేంద్రంలో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. చిత్రపటానికి ఎం.సాంబశివరావు పూలమాలలేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, శాఖ కార్యదర్శి పి.పీటర్ మాట్లాడారు. సీనియర్ నాయకులు పి.సుబ్బారావు, ఎన్.కాళిదాసు, జె.శంకరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కె.వెంకటరావు, కార్యదర్శి ఆర్.ఆంజనేయులు, ఎన్.విజయలక్ష్మి, కె.సత్యనారాయణ పాల్గొన్నారు. లింగారావుపాలెంలో సుందరయ్య విగ్రహానికి వై.రాధాకృష్ణ పూలమాలేసి మాట్లాడారు. ప్రతివ్యక్తీ సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన పోరాటాలు, రాజకీయాలను, నిబద్ధతను అధ్యయనం చేయాలని కోరారు. జి.హరిబాబు, ఎ.సుబ్బారావు, టి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : స్థానిక పుతుంబక వెంకటపతి భవన్‌లో శివరామకృష్ణ అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు పూలమాలలేసి మాట్లాడారు. మార్క్సిజం, లెనినిజమే పేదలకు న్యాయం చేస్తుందని బలంగా నమ్మి కమ్యూనిస్టుగా సుందరయ్య పోరాడారని, భూస్వాములకు ఎదురొడ్డి దున్నేవాడిదే భూమి అని నినదించి వేల ఎకరాలను పేదలకు పంచి పెట్టారని కొనియాడారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి : స్థానిక తల్లం బ్రహ్మయ్య స్మారక భవన్‌లో సభ నిర్వహించగా సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. మొహిద్దీన్‌వలి, ఎన్.వెంకటేశ్వరరాజు, నాగూల్‌మీర, మధు, ఎషయ్య, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల : ఉద్యమమే ఊపిరిగా, ఆశయాలే గీటురాయిగా బతికిన కమ్యూనిస్టు వైతాళికుడు సుందరయ్య అని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు బి.మహేష్ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వై.సురేష్, వెంకటరత్నం, బి.మహేష్, శోభన్ కుమార్, వి.వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్ : సుందరయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ సా అన్నారు. ఫణిదం గ్రామంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్.పూర్ణచంద్రరావు, బి.ప్రసాదు, జానీ పాప, షేక్ సలీమ్, షేక్ బచ్చా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలోని మాదల, నార్నెపాడులోని సిపిఎం కార్యాలయాల్లో సుందరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. జి.జాలయ్య, ఎం.వెంకటరెడ్డి, కె.సాంబశివరావు, పి.సైదా ఖాన్, కె.నాగేశ్వరరావు, ఐ.వెంకట్‌రెడ్డి, ఐ.సత్యనారాయణరెడ్డి, టి.బ్రహ్మయ్య, సాంబశివరావు, ప్రభాకర్, అప్పారావు, నాగేశ్వరరావు, మస్తాన్‌రావు, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపిపి ఉపాధ్యక్ష పదవులు టిడిపికి!

నరసరావుపేటకు సువార్తమ్మ, కారంపూడికి గాడిపర్తి రమాదేవి ఎన్నిక

సువార్తమ్మను అభినందిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి - నరసరావుపేట టౌన్

నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికలలో నలుగురు సభ్యుల మద్దతుతో కొత్తపాలెం ఎంపిటిసి సువార్తమ్మ వైస్ ఎంపిపిగా గెలిచినట్లు ఎన్నికల అధికారి మురళి, ఎంపిటిఒ టీవీ.కృష్ణకుమారి ప్రకటించారు. గతంలో కోరం లేక రెండుసార్లు వాయిదా పడ్డ ఎన్నికలు సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగకుండా చేయడానికి ఎంపిటిసిలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అడ్డుకున్నారని, అయినా ప్రజాస్వామ్య పద్ధతిలో వైస్ ఎంపిపి పదవి దక్కించుకున్నామని అన్నారు. కార్యక్రమంల కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం మార్గాలు మూసేసి డీఎస్పీ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి - కారంపూడి

మండల వైఎస్ ఎంపిపిగా టిడిపి బలపరిచిన గాడిపర్తి రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఆ పదవిలో ఉన్న వేపకంపల్లి ఎంపిటిసి మరణించడంతో ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే రెండుసార్లు ఎన్నిక

ఎన్నిక ధ్రువపత్రంతో గాడిపర్తి రమాదేవి

నిర్వహించినా వైసిపి ఎంపిటిసిల గైర్హాజరుతో ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ మేరకు సోమవారం మళ్లీ ఎన్నిక నిర్వహించగా 14 మంది ఎంపిటిసిలకుగాను ఆరుగురు హాజరయ్యారు. రమాదేవిని వైస్ ఎంపిపిగా గాదెవారిపల్లి ఎంపిటిసి కూనిరెడ్డి సైదారెడ్డి ప్రతిపాదించగా ఒప్పిచర్లకు చెందిన ఇద్దరు ఎంపిటిసిలు బలపరిచ్చారు. మిగతావారూ మద్దతు తెలపడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నిక పరిశీలకులుగా హాజరైన పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, ఎన్నికల అధికారి ఎస్.లింగమూర్తి ప్రకటించారు. ఈ సందర్భంగా రమాదేవిని ఎంపిటిసిలు, అధికారులు, టిడిపి నాయకులు సత్కరించారు.

సుందరయ్యకు జన నీరాజనం

ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా గుంటూరు జిల్లాలో వాడవాడలో నివాళులర్పించారు. సభలు నిర్వహించారు. సుందరయ్య ఆశయాలు సాధిస్తామని సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు ప్రతిన బూనారు.

చేబ్రోలులో

తాడేపల్లిలో మజ్జిగ పంపిణీ

మేడికొండూరులో

మంగళగిరిలో

పెదకాకానిలో

తెనాలిలో

తాడేపల్లిలో



గుండిమెడ, చిర్రావూరులో

ప్రజాశక్తి - దుగ్గిరాల

మంచికలపూడిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన వారందరిని అభినందిస్తూ బహు మంతులు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కారదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు జెట్టి బాలరాజు, వైబ్రహ్మేశ్వరరావు, ఎం నాగమల్లేశ్వరరావు ప్రసంగించారు.

ప్రజాశక్తి - మంగళగిరి

పిఎస్ వర్ధంతి సందర్భంగా పాత మంగళగిరి జి ఆర్ స్కూల్ వద్ద గల సిపిఎం జెండాను బాలకృష్ణ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమ ంలో నాయకులు మున్నంగి చలపతి రావు, వై కమలాకర్‌రావు ప్రసంగించారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం కాజా గ్రామంలో సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి, సింహాద్రి సుమ, తమ్మ ప్రసాద్ రెడ్డి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో : ఆత్మకూరు నిమ్మగడ్డ రామ్మోహన్ రావు నగర్, ఆత్మకూరు గ్రామంలో సుందరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయ కులు మొసలి పకీరయ్య, ఎన్.శ్రీధర్, వి.సాంబశివరావు, ఎం. జ్యోతిబసు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి బోసు బొమ్మ సెంటర్లో సుందరయ్య చత్రపటానికి సీనియర్ నాయకులు జొన్న శివశంకర్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ నిర్వహించారు. సుందరయ్య నగర్ లో మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కే గడ్డన్న మాట్లాడుతూ సుందరయ్య త్యాగని రతిని వివరించారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన దిశాలి సుందరయ్యని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి నివాళులర్పించారు. ముందుగా ఉండవల్లిలోని సుందరయ్య చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లా డారు. సుందరయ్య చౌక్, సిపిఎం కార్యాలయం, అమరా రెడ్డి నగర్ ప్రాంతాల్లో అరుణ పతాకాలను ఆవిష్కరించిన సిపిఎం నేతలు ఏం రవి, ఈమని రామారావు,టి బక్కిరెడ్డి, వల్లభాపురం వెంకటేశ్వరరావు, కే.జగదీశ్వర్రెడ్డి, రవి ప్రసంగించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సిపిఎం ఆధ్వర్యంలో ఎం.టి.ఎం.సి పరిధిలోని వడ్డేశ్వరం, కుంచనపల్లి గ్రామాలలో సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం సోమవారం జరిగాయి. కుంచనపల్లిలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటా లకు కుంచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అమ్మిశెట్టి సాంబయ్య, వడ్డేశ్వరం మసీదు సెంటర్ వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఎస్ కే పాపా సాహెబ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ నాయకులు అమ్మిసెటివ్ట రంగారావు, ప్రసంగించారు. ఎం.టి.ఎం.సి పరిధిలోని ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు గ్రామాలలో సిపిఎం శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గుండిమెడ గ్రామంలో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, ప్రాతూరు గ్రామంలో సుందరయ్య విగ్రహానికి సిపిఎం నాయకులు బత్తుల సంసోను, బుర్ర రాజు, డోకిపర్తి రాజేంద్ర బాబు పూలమాలవేయగా, సిపిఎం నాయకులు నాగ పోగు విజయరాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. చిర్రావూరి లోని సుందరయ్య విగ్రహానికి సిపిఎం నాయకులు పల్లపాటి సుబ్బారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలులో మార్కెట్‌సెంటర్‌లో నిర్వహించిన సుందరయ్య వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయన ప్రసంగించారు. యుటిఎఫ్ కార్యాలయంలో నాయకులు నిమ్మకూరి రమేష్‌బాబు, సల్మాన్ రాజు తదితరులు నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి ప్రజాసంఘాల కార్యాలయంలో కమ్యూనిస్టు ఉద్యమ నేత సందరయ్య వర్ధం తిసభ నిర్వహంచారు. సిపిఎం సీనియర్ సభ్యులు ఎస్ సుబ్రహ్మణ్యం సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసారు. సిపిఎం నాయకులు కె బాబుప్రసాద్ ప్రసంగించారు. తెనాలి రూరల్ గ్రామం గుడివాడలో ఉపాధి కూలీలతో నిర్వహించిన పిఎస్ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం నాయకులు ములకా శివసాంబి రెడ్డి ప్రసంగించారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురంమండలం పొనుగుపాడులో పిఎస్ వర్ధంతి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొనుగుపాడులో నాయకులు కొంగర రాఘవయ్య సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నాయకులు జి వెంకటేశ్వరరావు, ఈదర హరిబాబు ప్రసంగిచారు. ఫిరంగిపురంలో సిఐటియు ఆధ్వర్యంలో పిఎస్ చిత్రపటానికి నాయకులు షేక్ మస్తాన్‌వలి, ఇబ్రహీం, సునీత తదితరులు నివాళు లర్పించారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరులో పలు రంగాల కార్మికులు పిఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు బొట్ల రామకృష్ణ ప్రసంగించారు.

ప్రజాశక్తి -తాడికొండ

తాడికొండ బస్టాండ్‌సెంటర్‌లో పిఎస్ చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు చింతల భాస్కరరావు ప్రసంగించారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం నాయకులు దొప్పలపూడి రమేష్‌బాబు అధ్యక్షతన సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గారపాటి రమేష్, ముద్దన వెంకటేశ్వర్లు, మర్రి లక్ష్మి, కాపు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పెదకాకాని

పెదకాకాని సిఐటియు కార్యాలయంలో జి.రాజా రమేష్ అధ్యక్షతన జరిగిన సుందరయ్య వర్ధంతి సభలో నన్నపనేని శివాజీ ప్రసంగించారు. . ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు కే సత్యనారాయణ యు శివయ్య బి సాంబయ్య ఎస్ నేలాంబరం కే రాఘవయ్య సుందరయ్య కాలనీ వాసులు జె రాజలక్ష్మి కె పాన కాలు పాల్గొన్నారు.

తాడికొండలో

పొన్నూరులో

కుంచనపల్లిలో

దుగ్గిరాలలో 10తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన

మంగళగిరి రూరల్ కాజలో

ఆత్మకూరులో

తెనాలి రూరల్ గుడివాడలో

ఉండవల్లిలో

పెదనందిపాడులో

ఫిరంగిపురంలో

అభివృద్ధి సంక్షేమం దిశగా పాలన

మినీ మహానాడులో శ్రీకష్ణదేవరాయలు, ప్రవీణ్, శ్రీధర్

ప్రజాశక్తి - క్రోసూరు

ఏడాది కూటమి పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి, సంక్షేమం అమలయ్యాయని ఎంపీ లావు శ్రీ కష్ణదేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్లు తెలిపారు. క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో పెదకూరపాడు నియోజకవర్గ స్థాయి మినీ మహా నాడు జరిగింది. ఈ సందర్భంగా "ఎంపీ శ్రీకష్ణదేవరాయ లు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజధాని నిర్మాణంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేట్ పరం కాకుండా కాపాడామన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ పెదకూరపాడు నియో జకవర్గం నుంచి రాజధాని అభివృద్ధికి 35 వేల ఎకరాలు ఇవ్వ నున్నట్లు తెలిపారు. ఈ నెల 21న జరిగే పల్నాడు జిల్లా మహా నాడుకు టీడీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. అంతకు ముందు ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నలజాల కోటేశ్వరరావు హాసన్ కరిముల్లా సలాం మొగల్ జాను అతిమళ్ళ రమేష్ నందిగామ ఆశీర్వాదం మన్యం శ్రీనివాసరావు దూళ్ల సాంబశివరావు తోక వెంకట్రావు ముంతాజ్ చంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులతో గోవిందరెడ్డి

ఉచిత కోచింగ్ తీసుకొన్న పలువురుకి ర్యాంకులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఈ ఏడాది జరిగిన ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో మాచర్ల శ్రీరామకృష్ణ సేవా సమితి ద్వారా ఉచిత కోచింగ్ పొందిన వారు మంచి ర్యాంకులు సాధించినట్లు సేవా సమితి అధ్యక్షులు మెట్టుగోవిందరెడ్డి తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఉచిత కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏపీ ఆర్జేసీలో కోచింగ్ పొందిన శివ బాలాజీ 312, సూర్య ప్రకాష్ 820, శివ మహాలక్ష్మి 2225, డి.ప్రవల్లిక 3300 ఇంకా పదివేల లోపు ర్యాంకులు ఐదుగురు సాధించారని, పాలిటెక్నిక్‌లో శిక్షణ పొందిన డి.స్వప్న 6050, షేక్ యాసిన్ 10000, పి. నవ్య 11634, శివ బాలాజీ 12996 ఇంకా 20 వేల లోపు ర్యాంకులు ఐదుగురు విద్యార్థులు సాధించినట్లు గోవిందరెడ్డి చెప్పారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

నాటు సారా నియంత్రణకు గ్రామ కమిటీలతో నిరంతర పర్యవేక్షణ

ప్రజాశక్తి-ఈపూరు

సారాయి రహిత గ్రామాలే లక్ష్యంగా గ్రామ కమిటీలతో నాటు సారాయి నియంత్రణకు నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. బొల్లాపల్లి మండలంలో నాటు సారాయి ప్రభావిత గ్రామాలైన బోడిపాలెం తండా, గండిగనుమల తండాలలో గ్రామ కమిటీల ఆధ్వర్యంలో తండావాసులకు అవగాహన సమావేశం నిర్వహించారు. రెండు గ్రామాలను నాటు సారాయి రహిత గ్రామాలుగా ప్రకటించేందుకు తదుపరి చర్యలపై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. పాత కేసులలో ఉన్న వారిని ముందస్తుగా తహసిల్దార్ వద్ద బైండోవర్ చేయడం ద్వారా సారాయి నిర్మూలన సాధ్యపడు తుందని సిఐ తెలిపారు. కార్యక్రమంలో అడాప్షన్ అధికారులు ఎ యాకోబు,ఎస్.కె ఇమామ్ హుస్సేన్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్"లో వచ్చిన అర్జీలను సకాలంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావత్తం కాకుండా సంతృప్తికరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించి వచ్చిన 150 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులకు పంపించి సకాలంలో శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తోపాటు డిఆర్ఓ ఏకా మురళి, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం నషముక్త్ భారత్ అభియాన్ (ఎన్.ఎం.బి.ఎ) 2.0 కార్యక్రమంలో భాగంగా నేషనల్ యాక్షన్ ప్లాన్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్ క్రింద ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించే ఎన్ఎంబిఏ గోడ ప్రతులను కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

22వ రోజుకు చేరిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరవధిక సమ్మె

నిరవధిక సమ్మెలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నరసరావుపేట పట్టణం స్టేషన్ రోడ్డులోని గాంధీ పార్క్ వద్ద గల ధర్నా చౌక్‌లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సీహెచ్.ఓ) చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 22వ రోజుకు చేరింది. జిల్లా అధ్యక్షురాలు ఎం.అనుపమ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 22 రోజులుగా పనిచేస్తున్నా ఎవరూ స్పందించకపోవటం దారుణమన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తమ శిబిరం వద్ద కు వచ్చి తమ డిమాండ్లు విని వెళ్లిపోయారని తమ సమస్య లపై ఎవరు స్పందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు కె.వినోద్, జిల్లా కోఆర్డినేటర్ బి.సాగర్, ప్రధాన కార్యదర్శి రాము మాట్లాడుతూ నిబంధనల ప్రకారం తమను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తమకు 23 శాతం వేతన సవరణ చేయాలని కోరారు. క్లినిక్స్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలని, నిర్దిష్టమైన జాబ్‌చార్టు అందజేయాలన్నారు. ఎస్ఆర్ఎస్ నుంచి సీహెచ్ఓలకు మినహాయింపు ఇవ్వాల న్నారు. హెచ్ఆర్ పాలసీ, ఇంక్రిమెంట్లు, ట్రాన్స్ఫర్స్, ఎక్స్గ్రేషియా, ప్రభుత్వ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

మృతి చెందిన రఫీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట డివిజన్ ఉప్పలపాడు 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మతి చెందిన షిఫ్ట్ ఆపరేటర్ షేక్ రఫీ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని రూ 20 లక్షల ఎక్స్గ్రేషియా, నివేశన స్థలం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు నాయక్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (హెచ్ 176 సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జల్లెడ రాజశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం నరసరావుపేట పట్టణం బాపనయ్య నగర్ లోని రఫీ మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మతుని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోకుంటే యూనియన్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బారెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రాజశేఖర్, సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ పాల్గొన్నారు.

దిగ్విజయంగా నియోజకవర్గ 'మహానాడు'

మిని మహానాడులో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

దేశ రాజకీయాల్లో టిడిపి ఒక ప్రభంజనం : మంత్రి గొట్టిపాటి రవికుమార్

నియోజకవర్గ ప్రగతికి పది తీర్మానాలు : ఎమ్మెల్యే జూలకంటి

ప్రజాశక్తి - మాచర్ల

తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి దేశ రాజకీయాల్లో సంచలనాలను సష్టించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే చెల్లుతుందని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ మహానాడు కార్యక్ర మం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ బాబు, శాప్ చైర్మన్ రవి నాయుడు, శిల్పారామం చైర్మన్ మంజులారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక పార్క్ సెంటర్ నుంచి మానుకొండ కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మహానాడు వేదిక పైన తెలుగుజాతి ఆత్మగౌరవం టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ముఖ్య అతిథులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గం ప్రగతి కోసం పది తీర్మానాలను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రవేశపెట్టి లక్ష్యాలను క్యాడర్ కు వివరించారు.

నియోజకవర్గ ప్రగతికి పది తీర్మానాలు- ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల నియోజకవర్గ ప్రగతికి మహానాడు వేదిక మీద నుంచి పది తీర్మానాలను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమానికి పెద్దపీఠ వేసారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే వరకు విశ్రమించినని హామీ ఇచ్చారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలో కడపలో ఈ నెల 27, 28, 29 న మహానాడు నిర్వహిస్తున్నారని, ఇదే ఉత్సాహంతో పెద్ద ఎత్తున నియోజకవర్గం నుంచి తరలివెళ్ళి పసుపు పండుగగా మహానాడును జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ ఎం ధారు నాయక్, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రతిపాటి

వైసిపి పాలన వల్లే వెనుకబడ్డాం : ప్రత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మారుతున్న కాలానికి అనుగుణంగా కళలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు, కళాభిమానులు, నాటకరంగ ప్రియుల అభిరుచికి తగినట్టుగా ప్రదర్శిస్తున్న కళాకారులు, నిర్వాహకుల సేవల్ని మనస్ఫూర్తిగా అభినం దిస్తున్నట్టు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం అన్నారు స్థానిక సీ.ఆర్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ వారు చిలకలూరిపేట నాటక కళాప రిషత్ సంయుక్తంగా నిర్వహిస్తు న్న ఉభయ తెలుగురాష్ట్రాల 9వ వార్షికోత్సవ సాంస్కృతిక, నాటక పోటీలకు ముఖ్యఅతిథిగా హాజర య్యా మాట్లాడారు. మంచి పేరున్న నటీనటుల్నిఒకచోటికి చేర్చి ప్రజలు మెచ్చేలా నాటికలు, కళాప్రదర్శనలు వేయించడం ఎంతో గొప్ప విషయమ ని, ఓటీటీలు, సోషల్ మీడియా ప్ర భావం అధికంగా ఉన్నప్పటికీ కళాకా రులు కళాభిమానుల్ని రంజింపచే యడం సామాన్యవిషయం కాదన్నా రు. ఒకప్పుడు కళాప్రదర్శనలు, సీ.ఆర్ క్లబ్ నిర్వాహకులు కళలు, నాటకాలను ప్రోత్సహించడమేగాక, కళాకారుల్ని గుర్తించి సన్మానించడం అభినందించాల్సిన విషయమన్నారు. నియోజకవర్గంలో కళలను ప్రోత్సహిస్తున్న ముత్తవరపు సురేశ్ బాబు, శ్రీనివాసరావు వారి బృందాన్ని పేరుపేరునా అభినందించారు. అమతవర్షిణి, లహరి వంటి నటీమణుల్ని సన్మానించడంద్వారా సీ.ఆర్ క్లబ్ నిర్వాహకులు ఒక మంచి స్నేహపూర్వక వాతావరణం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, పావులూరి శ్రీనివాసరావు నరసింహ రావు మాస్టర్ పాల్గొన్నారు.

కార్యకర్తలే టిడిపికి బలం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

సీనియర్ నాయకులకు సన్మానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కుల మతాలకు అతీతంగా టిడిపికి అండగా ఉన్న బలమైన కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ లోని భువనచంద్ర టౌన్ హాల్లో సోమవారం నరసరావుపేట నియోజకవర్గ మినీ మహానాడును టిడిపి శ్రేణులు పండుగలా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ మినీ మహానాడును పురస్కరించుకుని నియోజకవర్గంలో అయిదు తీర్మానాలను చేశామన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, టిడిపి నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, వడ్లమూడి వెంకట కిషోర్, కనుమూరి లక్ష్మి,దాసరి ఉదయశ్రీ, కదం నాగజ్యోతి, కొల్లిబ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, గూడూరు శేఖర్, కుమ్మెత కోటిరెడ్డి, కొట్టా కిరణ్, గుత్తా అంకమ్మచౌదరి, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువుల సంతలో మేరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి - క్రోసూరు

పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలో క్రోసూరు మార్కెట్ యార్డు ఆవరణంలోని పశువుల సంత నందు రైతులకు పశువులకు మేరుగైన వసతులు కల్పించామని, ఇంకా ఏమైనా సమస్యలు గుర్తించి, తమ దృష్టికి తీసుకొస్తే తగు ఏర్పాట్లు చేస్తామని యార్డు కార్యదర్శి కె. ఈశ్వరరావు అన్నారు. క్రోసూరు పశువుల సంత నుండి ఎక్కువగా గేదెలను రైతు వారి పాడి కొరకు వ్యవసాయ నిమిము ఎద్దులను ఆవులను కొనుగోలు చేస్తారు. అమ్ముడు పోని పశువులను ఇక్కడి నుండి చిలకలూరిపేట, సింగ రాయ కొండ, నాయుడుపేట సంతలో అమ్మేందుకు వెళ్తారు. క్రోసూరు పశువుల సంత ద్వారా 2023-24 సం॥ కంటే 2024-25 సంవత్సరము రూ.5.56 లక్షల ఆదాయం ఎక్కువగా వచ్చి ఉంది. 2025-26 సంవత్సరం ఏప్రిల్ 2025 మాసంలో రూ. 1.39 లక్షలు మార్కెట్ ఫీజు వసూలు చేశామని తెలిపారు.

పినపాడు చెరువును యథావిధిగా కొనసాగించాలి

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం తొమ్మిది అర్జీలు నమోదయ్యాయి. రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఆరు ఆర్జీలు, మున్సిపల్, ఎలక్ట్రికల్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ చొప్పున అధికారులు స్వీకరించారు. ప్రధానంగా పట్టణంలోని పినపాడు ప్రాంతానికి చెందిన ప్రజలు అక్కడ స్థానికంగా ఉన్న చెరువును యథా స్థితిలో కొనసాగించాలని అర్జీ సమర్పించారు. ఇటీవల కాలంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెరువును అభివృద్ధి చేసి, వాకర్స్ సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, మరికొంత ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అభివృద్ధి చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై స్థానికులు కొందరు చెరువు పూర్వకాలం నుంచి బహుళ ప్రయోజనాలకు ఉపయోగ పడుతుందని, పశువులను శుభ్రం చేసుకునేందుకు, అలాగే ఎప్పుడైనా అగ్ని ప్రమాదాల వంటివి సంభవించినప్పుడు ఆ ప్రాంతంలో నీటికి కొరత లేకుండా ఉంటుందని, ఈ నేపథ్యంలో చెరువును యథావిధిగా కొనసాగించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీ అందజేశారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న లుక్ కల్చర్ మీడియా సంస్థ

పేదలకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు లుక్ కల్చర్ మీడియా లిమిటెడ్ సంస్థ వడ్లమూడి గ్రామంలో నిత్యావసరాలను సంస్థ తరఫున సోమవారం పంపిణీ చేసింది. 'లుక్' ఆధ్వర్యంలో వడ్లమూడి గ్రామ పరిధిలోని గరువుపాలెంలోని 30 పేద కుటుంబాలకు బియ్యం, బంగాళాదుంపలు, నూనె వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. లుక్ కల్చర్ మీడియా లిమిటెడ్ అనే సంస్థ అమెరికా ప్రధాన కేంద్రంగా ఉంటుందని చెరుకుపల్లి లుక్ సంస్థ సభ్యురాలు సోనియా అన్నారు. రాబర్ట్ కేరీ నేతృత్వంలో లూసీ మేనేజరుగా 2021లో ఈ సంస్థ ప్రారంభమైనదని తెలిపారు. సాయం అందుకున్న పేద కుటుంబాలు 'ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న' అంటూ లుక్ కల్చర్ మీడియా లిమిటెడ్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సోనియా, అనూష, జ్యోస్నా, రోజా, గంగాభవాని, స్వప్న, సుభాషిణి, సంధ్యారాణి, జయరాజు, బాబురావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తెనాలి

నగదు అందజేస్తున్న తహశీల్దార్

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితురాలికి తక్షణ సాయంగా రూ.5వేల నగదు, బియ్యం, నిత్యావసరాలను తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ సోమ వారం అందజేశారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక చెంచుపేట కోనేరు వారి వీధికి చెందిన ఒంటరి మహిళ ఆవులూరి శాంతమ్మ రోడ్డు మార్జిన్‌లో నిమ్మకాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్ ఆమెను పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అధైర్య పడాల్సిన పనిలేదని భరోసా కల్పించారు.

పిజిఆర్ఎస్‌లో తొమ్మిది అర్జీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో మొత్తం తొమ్మిది అర్జీలు స్వీకరించినట్లు తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ తెలిపారు. భూ సర్వేలకు సంబంధించి నాలుగు అర్జీలు, పౌర సరఫరాలకు సంబంధించి నాలుగు, అర్బన్ పరిధిలో 33 కెవి లైన్ కారణంగా తలెత్తిన ఇబ్బందిపై ఒక అర్జీ వచ్చినట్లు ఎమ్మార్వో తెలిపారు. ప్రజల సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల నేస్తం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వివరాలు వెల్లడిస్తున్న ఎంఇఓ జయంతి బాబు

రాష్ట్రంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర (ఎస్ఆర్‌కెవిఎం) పథకం కింద కిట్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని తెనాలి మండల విద్యాధికారి-2 వి.జయంతి బాబు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎంఈఓ వివరాలు వెల్లడించారు. జయంతి బాబు మాట్లాడుతూ ఎస్ఆర్‌కెవిఎం పథకం ద్వారా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠశాల సామాగ్రి అందిస్తామన్నారు. ఈ సామాగ్రిలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలతోపాటు వర్క్ బుక్స్, డిక్షనరీ, బెల్ట్, బూట్లు, బ్యాగ్, మూడు జతల యూనిఫారం ప్రభుత్వం పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పాఠశాల సామాగ్రిని అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రోత్సహించడమే అన్నారు. అంతేకాకుండా అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశం కల్పించినట్లు తెలియజేశారు. మండల విద్యా కేంద్రం ద్వారా పాఠశాలలు ప్రారంభించే రోజు విద్యార్థులకు కిట్లు అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. పాఠశాల సామాగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పడవచ్చున్నారు. అంతేకాకుండా పాఠశాల పున్ణ ప్రారంభం లోపు మండల పరిధిలో అన్ని పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు.

పవర్ లిఫ్టర్ షబీనాను అభినందించిన తహశీల్దార్

ప్రజాశక్తి - తెనాలి

ఏషియన్ యూనివర్సిటీ కప్‌లో పవర్ లిఫ్టింగ్ ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన షేక్ షబీనాను తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. కేఎల్ యూనివర్సిటీలో చదువుతున్న షబీనా ఇటీవల డెహ్రాడూన్‌లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని ఓవరాల్ చాంపియన్‌షిప్‌తో గోల్డ్ మెడల్స్, 84కేజీల విభాగంలో స్క్వాడ్, బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్‌తో మూడు గోల్డ్ మెడల్స్, చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆమెను అభినందించిన తహశీల్దార్ మాట్లాడుతూ ఇప్పటికి అంతర్జాతీయ స్థాయిలో నాలుగు, జాతీయ స్థాయిలో రెండు, 20కి పైగా రాక్ష సాయిలో మెడల్స్ సాధించి తెనాలి కీర్తిని ప్రపంచంలో చాటుతుందని ప్రశంసించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో ఇటీవల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. దాతలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమె క్రీడా నైపుణ్యాన్ని బలపరిచేందుకు సహకరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో షబీనా తండ్రి బుజ్జి, కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

షేక్ షబీనాను అభినందిస్తున్న తహశీల్దార్

167వ రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

కోర్టు తీర్పుల ప్రకారం తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ కంపెనీ కార్మికుల చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 167వ రోజుకి చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు కార్మిక నాయకుడు కూరపాటి స్టీవెన్, బి.అంకయ్య, బి.సూర్యప్రకాశరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ 167 రోజులుగా ఎసిసి కార్మికులు ఆందోళన చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం సరికాదని విమర్శించారు. దీక్షలో కె.అంజయ్య, బి.దానయ్య, డి.మాణిక్యాలరావు, ఆశీర్వాదం, ఎం.గురవయ్య, వై.సాంబయ్య, వి.లక్ష్మి, డి.రమణ, యు.రమణ, ఎం.శారద, డి. సువర్ణ కుమారి, తుపాకుల నాగేశ్వరరావు, టి.దుర్గాభవాని, ఎం.శివ కుమారి, వై.రమాదేవి, ఈ.శారమ్మ, డి.నాగమల్లేశ్వరి, ఎస్.కె.ఇమాంబి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అనురాధ

మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు. మంగళగిరి పట్టణంలోని టిడ్కో రాజీవ్ గృహకల్ప వద్ద గల కమ్యూనిటీ హాలులో, ఇందిరా నగర్ కృష్ణ బలిజ కమ్యూనిటీ హాలులో, మంగళగిరి మండలం కాజా గ్రామంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఏడీ మయూరి, ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శకుంతల, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, తదితరులు పాల్గొన్నారు.

రామయ్యను అభినందిస్తున్న ఎంపీటీసీలు తదితరులు

మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా రామయ్య

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడి ఎన్నిక సోమవారం నిర్వహించారు. మంచికలపూడి గ్రామానికి చెందిన ఎంపీటీసీ మరీదు రామయ్యను ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీటీసీ ఎన్నికలు జరిగిన అనంతరం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన షేక్ జబీన్ ఈ సంవత్సరం మార్చి 27 తేదీన మండల అధ్యక్షుడు పదవిని చేపట్టారు. దానితో ఆ స్థానంలో రామయ్యను ఎన్నుకున్నారు. తుమ్మపూడి ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మీదేవి రామయ్య పేరు ప్రతిపాదించగా ఈమని ఎంపిటిసి మరియు మండల ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి చైతన్య బలపరిచారు. ఎవరు పోటీ లేకపోవడంతో రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రోసిడింగ్ ఆఫీసర్ వి శంకర్ ప్రకటించారు. అనంతరం రామయ్య చేత పదవి స్వీకార ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈ.శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్ జబీన్, టీడీపీ మండల అధ్యక్షురాలు కేశంనేని శ్రీ అనిత, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ కృష్ణప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు అనిల్, ఉన్నం ఝాన్సీ, తాళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యోగ తరగతులలో పాల్గొన్న చిన్నారులు

కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి - తెనాలి

గ్రంథాలయాలలో వేసవి శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. 6 నుంచి 10వ తరగతి వరకు గల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గంటున్నారు. స్థానిక నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో సోమవారం రిటైర్డ్ గ్రంథాలయ అధికారి మొవ్వా సుబ్బారావు విద్యార్థులకు యోగ ధ్యాన శిక్షణ నిర్వహించారు. అంతేకాకుండా చిత్రలేఖనం, కథలు చెప్పడం, రాయడం, పుస్తక పఠనం, చెస్, క్యారమ్స్, మూడో, స్కిప్పింగ్ వంటి కృత్యాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు ఇన్‌చార్జి గ్రంథాలయాధికారిణి ఎస్.లావణ్య సుధ చెప్పారు. విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న సాంబశివరావు

ఉచితంగా మినరల్ వాటర్, మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక గౌతమబుద్ధా రోడ్డు వద్ద ఉచిత మంచినీళ్లు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్, శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాదచారులకు, వాహనదారులకు, ఆర్టీసీ బస్సుల ప్రయాణి కులకు చల్లటి మజ్జిగను ఉచితంగా సాంబశివరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, దుంపల సోములు, పంచల శివన్నా రాయణ, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, కగ్గా శ్రీనివాసరావు, పండలనేని కోటేశ్వరరావు, ఉద్దంటి మురహరిరావు, సయ్యద్ కాలేషా, బేతపూడి మధుబాబు, నల్లమోలు నాగరాజు, రెడ్డి వీరరాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, పందేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కమిషనర్

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్‌లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను భాధ్యతగా అధికారులు సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా 24 అర్జీలు స్వీకరించారు. అనంతరం గ్రీవెన్స్ కార్యక్రమంలో నేరుగా ప్రజల నుండి 40 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటీ ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డిసిపి సూరజ్, ఉపాసెల్ పిఓరామారావు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాలగణపతి

ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - గుంటూరు

అధ్యాపకులకు పరిశోధన, డేటా విశ్లేషణ, అకడమిక్ రచన, పాలసీ అనుసంధానంతోపాటు ఆధునిక బోధనా పద్ధతులపై లోతైన అవగాహన అవసరమని యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ ఫిలాసఫీ ప్రొఫెసర్ బాలగణపతి దేవరకొండ అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) ఆర్థిక సౌజన్యంతో విజ్ఞాన్ యూనివర్సిటీలో రెండు వారాల పాటు జరగనున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. ప్రొఫెసర్ బాలగణపతి దేవరకొండ మాట్లాడుతూ గుణాత్మక-పరిమాణామాత్మక పద్ధతులపై శిక్షణతోపాటు కేస్ స్టడీ, ఫీల్డ్ రీసెర్చ్ విధానాలపై మేథడాలజికల్ శిక్షణ అవసరం అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్ఐసీ మాజీ డైరక్టర్ జనరల్ డాక్టర్ సీఎస్ఆర్ ప్రభు మాట్లాడుతూ విద్యారంగ మార్పుల గురించి, డిజిటల్ సాధనాల వినియోగం, సమాజంపై పరిశోధనల ప్రభావం వంటి అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, డీన్‌లు, అధిపతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్టీఆర్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ చంద్రశేఖర్

సమాజంలో ఉత్తమ వైద్యులుగా సేవలందించాలి

ప్రజాశక్తి - గుంటూరు

వైద్యరంగంలో సంభవిస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి వైద్యవిద్యార్థి అందిపుచ్చుకుని సమాజంలో ఉన్నతమైన వైద్యులుగా సేవలందించాలని ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం భాష్యం మెడెక్స్ ఆధ్వర్యంలో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు అధ్యక్షత వహించారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం మెడెక్స్ ద్వారా ఎంతో మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించి ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలల ద్వారా వైద్యవిద్యనభ్యసించి దేశ, విదేశాల్లో ఉత్తమ వైద్యులుగా రాణించడం ఒక గురువుగా తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. కార్యక్రమంలో భాష్యం మెడెక్స్‌లో విద్యనభ్యసించిన 300 మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్, ప్రగతి నగర్‌లో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, సుందరయ్యనగర్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

స్ఫూర్తి ప్రదాత సుందరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చపల్లి సుందరయ్య వర్థంతిని సోమవారం గుంటూరు నగరంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. స్థానిక ప్రగతి నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, నాయకులు అబ్దుల్ గని ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి, సాధారణ జీవితం గడిపిన గొప్ప నేత సుందరయ్య నేటి తరం ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించినా పేదల కోసం పనిచేశారన్నారు. ఈ సందర్భంగా ప్రజా గాయకుడు రమణ సుందరయ్య గీతాలను ఆలపించారు. పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు కె శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, కె.నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి రాగి వెంకటేశ్వరరావు సభ్యులు మస్తాన్‌వలి, బాబు, ఫాతిమా ఓబులేశ్వరి, పాములు తదితరులు పాల్గన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు.

సుందరయ్య నగర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు..

స్థానిక 41వ డివిజన్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో సుందరయ్య వర్ధంతి సభ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులు కోలాటం, నృత్య ప్రదర్శనలు, పాటలు ఆలపించారు. ఈ సందర్భంగా సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి.లక్ష్మణరావు, స్థానిక శాఖ కార్యదర్శి జి.లూదర్‌పాల్, నాయకులు షేక్.ఖాసింషహీద్, ఆది నికల్సన్, కె.ఆంజనేయులు, నాయుడు పద్మ తదితరులు పాల్గొన్నారు.

అశోక్ నగర్‌లో...

స్థానిక అశోక్ నగర్‌లో నిర్వహించిన సుందరయ్య వర్థంతి నిర్వహించారు. ముందుగా రజక వృత్తిదారుల సంఘం నాయకులు వెంకట నరసయ్య సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు సత్యనారాయణ ప్రసంగించారు. కార్యక్రమంలో సిపియం నాయకులు ఎ.కళ్యాణి, సాంబశివరావు, శ్రీను పాల్గొన్నారు.

కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌లో..

స్తానిక గుజ్జనగుండ్లలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ కోచింగ్ కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి డాక్టర్ వి.ప్రగతిపవన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పి.సాంబశివరావు, షేక్ ఖాసింషహీద్, కోచింగ్ టీచరు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుజ్జనగుండ్ల సభలో మాట్లాడుతున్న కె నళినికాంత్

అంబేద్కర్ నగర్‌లో..

స్థానిక అంబేద్కర్ నగర్‌లో సుందరయ్య వర్ధంతి టి.రాధ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా బత్తుల కష్ణమూర్తి సుందరయ్య చిత్రపటానికి పూమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోలా వాసు, సిహెచ్.సుబ్బరాయుడు, ఎన్.మస్తాన్, యం.కొండయ్య, అమ్మలు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గుజ్జనగుండ్లలో

సిపిఎం గుజ్జనగుండ్ల శాఖ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సభలో సిపిఎం నగర కార్యదర్శి కె. నళినీకాంత్ మాట్లాడారు. తొలత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఇ.వేమారెడ్డి పూలమాల వేసిన నివాళులు అర్పించారు.

అశోక్‌నగర్‌లో సుందరయ్యకు నివాళులు

కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌లో సుందరయ్యకు నివాళులు

గ్రీవెన్స్‌లో మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కారవేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎలాంటి సందర్భం లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకూడదని ఇన్చార్జ్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, డిఆర్‌ఓ షేక్. ఖాజావలి, స్టెప్ సిఇఓ ఆర్. చంద్రముని, ఆర్డీఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 190 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలో 24 గంటలు, 48 గంటల్లో గడువు ముగిసే పిటీషన్లు పెండింగ్‌లో వున్నందున జిల్లాల్లో సంతఅప్తి స్థాయి శాతం తగ్గిపోతుందని, పెండింగ్‌లో వున్న ఐసిడీఎస్, టిడ్కో, డీఆర్డీఏ శాఖలలో వున్న పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేసి సంతృప్తి స్థాయి శాతం పెంచాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఓ జ్యోతిబసు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూస్వామి అడ్డంకులు...

వేలాది మంది ప్రయాణించే రోడ్డుకు భూమికి గత రెండు సంవత్సరాలుగా భూమి ఇవ్వకుండా భూస్వామి అడ్డంకులు సృష్టిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని, పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని మేడికొండూరుకు చెందిన రైతులు ఫిర్యాదు చేశారు. మేడికొండూరు నుండి తాళ్లూరు, వేమవరం మీదుగా నర్సరావుపేట వెళ్లే రోడ్డులో కిలోమీటరు దూరంలో మన్నవ శివరామయ్య అనే భూస్వామి భూమి వద్ద సుమారు వంద మీటర్ల రోడ్డు నిర్మాణం అతను భూమి ఇవ్వకపోవటం వల్ల నిలిచిపోయిందన్నారు. శివరామయ్య భూమి వద్ద టెండరులో లేకపోయినా రూ.10 లక్షల విలువైన ఆర్‌సిసి వాల్ కట్టారన్నారు. కానీ రోడ్డు వేయకుండా కాంట్రాక్టర్‌ను, ఆ దారిన వెళ్లే ప్రజలను బెదిరిస్తున్నాడన్నారు. కావున రోడ్డును పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో బి.రామకృష్ణ, బి.ప్రతాప్ తదితరులున్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్

ఎలుకల మందు మింగిన మహిళ...

కలెక్టర్ గ్రీవెన్స్‌లో తమ సమస్య పరిష్కారం కావట్లేదని ఓ మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. తమకు సంబంధించిన కొందరి భూములు ఆక్రమణకు గురయ్యాయని అనేకసార్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా పరిష్కారం కాలేదని గుంటూరు వసంతరాయ పురానికి చెందిన దోమతోటి బుచ్చి ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం ఎలుకల మందు పొట్లం తీసి నోట్లో వేసుకుంది. దీంతో అక్కడున్న పోలీసులు స్పందించి ఆమెను జిజిహెచ్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాధితురాలు జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం వసంతరాయపురం వాటర్ ట్యాంకర్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా 1998లో స్వర్ణాంధ్ర నగర్‌లో ప్రభుత్వం ఇళ్లు కేటాయించిందన్నారు. గతంలో స్తోమత లేక ఇల్లు కట్టుకోలేదని, ఇప్పుడు కట్టుకుందామని వెళితే మౌలాలి అనే వ్యక్తి తమకు చెందిన 9 ప్లాట్లను ఆక్రమించాడని అన్నారు. మా భూములు మాకు ఇప్పించేందుకు బుజ్జి కృషి చేస్తుందని చెప్పారు. బాధితులలో కొందరు వికలాంగులు కూడా ఉన్నారన్నారు. గతంలో అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. కావున సమస్య పరిష్కరించాలని జ్యోతి కోరారు

బస్టాండ్ వద్ద కార్ స్టాండ్ ఖాళీ చేయాలనే ఒత్తిళ్లు ఆపాలి..

ఆర్టీసి బస్టాండ్ వద్ద గత 49 సంవత్సరాలుగా కారు స్టాండ్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న తమను ఖాళీ చేయాలని, ఆర్టీసి సైకిల్ స్టాండ్ మేనేజ్‌మెంట్ తమపై ఒత్తిడి చేస్తుందని, తమకు న్యాయం చేయాలని గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఈ స్టాండ్‌పై 50కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ట్రాఫిక్‌కు, మున్సిపాల్టీ వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా స్టాండ్ నిర్వహిస్తున్నామన్నారు. మా స్టాండ్ ప్రాంతంలో ఉన్న ఆర్టీసి సైకిల్ స్టాండ్‌కు ఇటీవల మారిన యాజమాన్యం తమపై దౌర్జన్యం చేస్తుందన్నారు. ఐలా శ్రీను, అతని అనుచరులు నూడిల్స్ బండి పెట్టుకున్నారని, ఇంకో నాలుగైదు బండ్లు పెట్టుకోవాలని, మీరు ఖాళీ చేయాలని దాడులకు దిగుతున్నారన్నారు. ఈ స్టాండ్ లేకపోతే మాకు జీవనాధారం లేదన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో బాధితులు ఉన్నారు.